يَسْـَٔلُوْنَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ مُرْسٰىهَا ۝٤٢

42. (ఓ ము'హమ్మద్!) వీరు నిన్ను - ఆ ఘడియను గురించి: "అసలు అది ఎప్పుడొస్తుంది?" అని అడుగుతున్నారు.

فِيْمَ اَنْتَ مِنْ ذِكْرٰىهَا ۝٤٣

43. దాని గురించి చెప్పడానికి దాంతో నీకేమి సంబంధం?

اِلٰى رَبِّكَ مُنْتَهٰىهَا ۝٤٤

44. దాని వాస్తవజ్ఞానం నీ ప్రభువుకే ఉంది!

اِنَّمَآ اَنْتَ مُنْذِرُ مَنْ يَّخْشٰىهَا ۝٤٥

45. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, నీవు, దానికి భయపడే వారిని హెచ్చరించే వాడవు మాత్రమే!

كَاَنَّهُمْ يَوْمَ يَرَوْنَهَا لَمْ يَلْبَثُوْٓا اِلَّا عَشِيَّةً اَوْ ضُحٰىهَا ۝٤٦

46. వారు దానిని చూసిన రోజు (తాము ప్రపంచంలో) కేవలం ఒక సాయంత్రమో లేక ఒక ఉదయమో గడిపినట్లు భావిస్తారు.[1] (1/8)

## 80. సూరహ్ 'అబస

سُوْرَةُ عَبَسَ

'అబస: He Frowned, కనుబొమలు ముడివేసుకున్నాడు, ముఖం చిట్లించుకున్నాడు, కోపముఖం చూపాడు. ఈ పదం మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ మొదటి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. ఒకసారి దైవప్రవక్త('స'అస) పెద్ద (అష్రాఫ్) ఖురైషులతో మాట్లాడుతూ ఉంటారు. అప్పుడు 'అబ్దుల్లాహ్ బిన్-ఉమ్మె మక్తూమ్(ర'ది.'అ.) వచ్చి కొన్ని ధర్మవిషయాలను గురించి ప్రశ్నిస్తారు. అతడు అంధుడు. అప్పుడు దైవప్రవక్త('స'అస) అయిష్టతతో ముఖం చిట్లించుకుంటారు. అప్పుడు ఈ ఆయత్‌లు అవతరింపజేయబడతాయి. (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం) ఇందులో 42 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

عَبَسَ وَتَوَلّٰٓى ۝١

1. * అతను (ప్రవక్త) భృకుటి ముడివేసుకున్నాడు మరియు ముఖం త్రిప్పుకున్నాడు;

اَنْ جَآءَهُ الْاَعْمٰى ۝٢

2. ఆ గ్రుడ్డి వాడు తన వద్దకు వచ్చాడని!

---

1. మానవుడు చేసే భూమికి చెందిన కాల పరిమాణం పరలోకంలో ఉండదు. ఇంకా చూడండి, 2:259, 17:52, 18:19, 20:103-104, 23:112-113, 30:55. 'అషియ్యాతున్: అంటే జు'హ్ర్ నుండి సూర్యాస్తమయం వరకు మరియు జుహా: అంటే సూర్యోదయం నుండి మధ్యాహ్నం వరకు.

وَمَا يُدۡرِيكَ لَعَلَّهُۥ يَزَّكَّىٰٓ ۝٣

**3**. కాని నీకేం తెలుసు? బహుశా అతడు తనను తాను సంస్కరించుకోవచ్చు!

أَوۡ يَذَّكَّرُ فَتَنفَعَهُ ٱلذِّكۡرَىٰٓ ۝٤

**4**. లేదా అతడు హితబోధ పొందవచ్చు మరియు ఆ హితబోధ అతనికి ప్రయోజనకరం కావచ్చు!

أَمَّا مَنِ ٱسۡتَغۡنَىٰ ۝٥

**5**. కాని అతడు, ఎవడైతే తనను తాను స్వయంసమృద్ధుడు, అనుకుంటున్నాడో!

فَأَنتَ لَهُۥ تَصَدَّىٰ ۝٦

**6**. అతని పట్ల నీవు ఆసక్తి చూపుతున్నావు.[1]

وَمَا عَلَيۡكَ أَلَّا يَزَّكَّىٰ ۝٧

**7**. ఒకవేళ అతడు సంస్కరించుకోక పోతే నీపై బాధ్యత ఏముంది?[2]

وَأَمَّا مَن جَآءَكَ يَسۡعَىٰ ۝٨

**8**. కాని, ఎవడైతే తనంతట తాను, నీ వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చాడో!

وَهُوَ يَخۡشَىٰ ۝٩

**9**. మరియు (అల్లాహ్ యెడల) భీతిపరుడై ఉన్నాడో!

فَأَنتَ عَنۡهُ تَلَهَّىٰ ۝١٠

**10**. అతనిని నీవు నిర్లక్ష్యం చేస్తున్నావు.

كَلَّآ إِنَّهَا تَذۡكِرَةٞ ۝١١

**11**. అలాకాదు! నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) ఒక హితోపదేశం.[3]

فَمَن شَآءَ ذَكَرَهُۥ ۝١٢

**12**. కావున ఇష్టమున్న వారు దీనిని స్వీకరించవచ్చు!

فِي صُحُفٖ مُّكَرَّمَةٖ ۝١٣

**13**. ఇది ప్రతిష్ఠాత్మకమైన పుటలలో (వ్రాయబడి) ఉన్నది;

مَّرۡفُوعَةٖ مُّطَهَّرَةِۭ ۝١٤

**14**. మహోన్నతమైనది, పవిత్రమైనది;

بِأَيۡدِي سَفَرَةٖ ۝١٥

**15**. లేఖకుల(దేవదూతల)చేతులలోఉన్నది;

كِرَامِۭ بَرَرَةٖ ۝١٦

**16**. వారు గౌరవనీయులైన సత్పురుషులు

---

**1**. ఇక్కడ సూచించబడుతున్నది ఏమిటంటే విధేయులను ఉపేక్షించి, విముఖులయ్యే వారికి బోధన చేయటానికి, ఆసక్తి చూపనవసరం లేదు!

**2**. నీ బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయటం మాత్రమే. నీవు వారి వెంటపడి బ్రతిమాలనవసరం లేదు.

**3**. చూడండి, 7:172.

(అజ్ఞానువర్తనులు).

قُتِلَ الْإِنسَانُ مَا أَكْفَرَهُ ١٧

**17**. మానవుడు నాశనం గాను! అతడు ఎంత కృతఘ్నుడు![1]

مِنْ أَيِّ شَيْءٍ خَلَقَهُ ١٨

**18**. ఆయన(అల్లాహ్) (దేనితో) అతనిని సృష్టించాడు?

مِن نُّطْفَةٍ خَلَقَهُ فَقَدَّرَهُ ١٩

**19**. అతనిని, వీర్యబిందువుతో సృష్టించాడు తరువాత అతనిని తగిన విధంగా తీర్చిదిద్దాడు.

ثُمَّ السَّبِيلَ يَسَّرَهُ ٢٠

**20**. ఆ తరువాత, అతని మార్గాన్ని అతనికి సులభతరం చేశాడు;[2]

ثُمَّ أَمَاتَهُ فَأَقْبَرَهُ ٢١

**21**. ఆపైన అతనిని మరణింపజేసి గోరీలోకి చేర్చాడు;

ثُمَّ إِذَا شَاءَ أَنشَرَهُ ٢٢

**22**. మళ్ళీ ఆయన (అల్లాహ్) కోరినపుడు అతనిని తిరిగి బ్రతికించి లేపాడు.

كَلَّا لَمَّا يَقْضِ مَا أَمَرَهُ ٢٣

**23**. అలాకాదు, ఆయన (అల్లాహ్) ఆదేశించిన దానిని (మానవుడు) నెరవేర్చలేదు.

فَلْيَنظُرِ الْإِنسَانُ إِلَىٰ طَعَامِهِ ٢٤

**24**. ఇక, మానవుడు తన ఆహారాన్ని గమనించాలి!

أَنَّا صَبَبْنَا الْمَاءَ صَبًّا ٢٥

**25**. నిశ్చయంగా, మేము నీటిని (వర్షాన్ని) ఎంత పుష్కలంగా కురిపించాము.

ثُمَّ شَقَقْنَا الْأَرْضَ شَقًّا ٢٦

**26**. ఆ తరువాత భూమిని (మొలిచే మొక్కలతో) చీల్చాము, ఒక అద్భుతమైన చీల్పుతో!

فَأَنبَتْنَا فِيهَا حَبًّا ٢٧

**27**. తరువాత దానిలో ధాన్యాన్ని పెంచాము;

وَعِنَبًا وَقَضْبًا ٢٨

**28**. మరియు ద్రాక్షలను మరియు కూర గాయలను;

وَزَيْتُونًا وَنَخْلًا ٢٩

**29**. మరియు ఆలివ్ (జైతూన్) మరియు ఖర్జూరపు చెట్లను;

---

**1**. ఎట్టి ప్రమాణం లేకుండానే పునరుత్థానాన్ని తిరస్కరించే మానవుడికి ఈ శాపం!

**2**. అంటే అతనికి మంచీ-చెడుల మార్గాలు స్పష్టంగా తెలుపబడ్డాయి.

**30**. మరియు దట్టమైన తోటలను;

وَحَدَآئِقَ غُلْبًا ﴿٣٠﴾

**31**. మరియు (రకరకాల) పండ్లను మరియు పచ్చికలను;

وَفَاكِهَةً وَأَبًّا ﴿٣١﴾

**32**. మీకు మరియు మీ పశువులకు జీవన సామగ్రిగా.

مَّتَاعًا لَّكُمْ وَلِأَنْعَامِكُمْ ﴿٣٢﴾

**33**. ఎప్పుడైతే, చెవులను చెవిటిగా చేసే ఆ గొప్ప ధ్వని వస్తుందో!

فَإِذَا جَآءَتِ الصَّآخَّةُ ﴿٣٣﴾

**34**. ఆ రోజు, మానవుడు తన సోదరుని నుండి దూరంగా పారిపోతాడు;

يَوْمَ يَفِرُّ الْمَرْءُ مِنْ أَخِيهِ ﴿٣٤﴾

**35**. మరియు తన తల్లి నుండి మరియు తండ్రి నుండి;

وَأُمِّهِ وَأَبِيهِ ﴿٣٥﴾

**36**. మరియు తన భార్య (సాహిబతి) నుండి మరియు తన సంతానం నుండి.

وَصَاحِبَتِهِ وَبَنِيهِ ﴿٣٦﴾

**37**. ఆ రోజు వారిలో ప్రతి మానవునికి తనను గురించి మాత్రమే చాలినంత చింత ఉంటుంది.[1]

لِكُلِّ امْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَأْنٌ يُغْنِيهِ ﴿٣٧﴾

**38**. ఆ రోజు కొన్నిముఖాలు ఆనందంతో ప్రకాశిస్తూ ఉంటాయి;

وُجُوهٌ يَوْمَئِذٍ مُّسْفِرَةٌ ﴿٣٨﴾

**39**. అవి చిరునవ్వులతో ఆనందోత్సాహాలతో కళకళలాడుతుంటాయి.

ضَاحِكَةٌ مُّسْتَبْشِرَةٌ ﴿٣٩﴾

**40**. మరికొన్ని ముఖాలు ఆ రోజు దుమ్ము కొట్టుకొని (ఎంతో వ్యాకులంతో) నిండి ఉంటాయి.

وَوُجُوهٌ يَوْمَئِذٍ عَلَيْهَا غَبَرَةٌ ﴿٤٠﴾

**41**. అవి నల్లగా మాడిపోయి ఉంటాయి;

تَرْهَقُهَا قَتَرَةٌ ﴿٤١﴾

**42**. అలాంటి వారు, వారే! సత్యతిరస్కారులైన దుష్టులు.

أُولَٰئِكَ هُمُ الْكَفَرَةُ الْفَجَرَةُ ﴿٤٢﴾

---

**1**. అంటే ప్రతి మానవుడు తన వారిని నిర్లక్ష్యం చేస్తాడు. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "పునరుత్థాన దినమున మానవులందరూ నగ్నశరీరులై ఉంటారు మరియు వారి కాళ్ళలో మేజోళ్ళు ఉండవు మరియు వారు ఖత్నా చేయబడకుండా ఉంటారు." అప్పుడు 'ఆయి'షహ్ (ర.'అన్హా): "ఏమీ ఈ విధంగా మర్మాంగాల మీద దృష్టిపడదా?" అని అడుగుతారు. దైవప్రవక్త ('స'అస) దానికి సమాధానంగా ఈ ఆయత్ చదువుతారు. (తిర్మి'జీ', నసాయీ').